



EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4 PM
www.suryaa.com
సోమవారం
01-09-2025
పేజీలు: 02

# కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై సీబీఐ విచారణ.. అసెంబ్లీలో
# సీఎం రేవంత్ సంచలన ప్రకటన



కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై సంచలన నిర్ణయం తీసుకుంది తెలంగాణ ప్రభుత్వం. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తూ తెలంగాణ శాసనసభ తీర్మానం చేసింది. కాళేశ్వరం అవకతవకలపై తొమ్మిదిన్నర గంటల సుదీర్ఘ చర్చ సీఎం రేవంత్‌రెడ్డి ఈ ప్రకటన చేశారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించడమే సముచితం అన్నారు రేవంత్. కాళేశ్వరం పేరుతో దోచుకున్నవాళ్లందరికీ శిక్షపడాలన్నారు. నిజాయితీగా నిష్పక్షపాతంగా విచారణ జరగాలనే కాళేశ్వరం కేసును సీబీఐకి ఇస్తున్నట్టు ప్రకటించారు సీఎం. జస్టిస్ పీసీ కమిషన్.. అలాగే NDSA, ఇతర ఏజెన్సీలు.. క్రిమినల్ చర్యలకు అర్హమైన అనేక లోపాలు, అవకతవకలను గుర్తించినందువల్లే కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్టు చెప్పారు. నిర్లక్ష్యం, దురుద్దేశం, ఉద్దేశపూర్వకంగా వాస్తవాలను తొక్కిపెట్టడం, ఆర్థిక అవకతవకలు.. ఇలా అనేక అంశాలను కమిషన్ ప్రస్తావించిందన్నారు సీఎం. మూడు బ్యారేజీల నిర్మాణంలో తప్పు జరిగిందని, అసలు ప్లానింగే లేదని కమిషన్ తన నివేదికలో తేల్చిచెప్పిందన్నారు. మేడిగడ్డ కుంగడానికి ప్లానింగ్, డిజైన్, నాణ్యత నిర్వహణా లోపాలే కారణమని NDSA గుర్తించిందన్నారు. వీటిన్నింటిపై మరింత లోతుగా, సమగ్రంగా దర్యాప్తు చేయాల్సిన అవసరముందని కమిషన్ సూచించడంతోనే కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్టు ప్రకటించారు సీఎం. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అంతర్రాష్ట్ర అంశాలతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు పాలుపంచుకున్నందున స్పీకర్ నిర్ణయంతో కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్టు వెల్లడించారు. నిర్మాణ సమయంలో వివిధ దశల్లో నిర్వహించాల్సిన పరీక్షలు మొక్కుబడిగా తప్ప పూర్తిస్థాయిలో జరగలేదని కమిషన్ పేర్కొంది. మేడిగడ్డ వద్ద బ్యారేజి ని ర్మాణం గురించి వ్యాప్కోస్ సంస్థ ఎలాంటి ప్రస్తావన చేయలేదని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం ముం దుగానే మేడిగడ్డ వద్ద బ్యారేజి నిర్మించాలని నిర్ణయించింది కానీ, అది వ్యాప్కోస్ నివేదిక ఆధారం గా తీసుకున్న నిర్ణయం కాదని వెల్లడించింది. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజిలో ఏడో బ్లాక్‌లోని ఆరు పిల్లర్లు కుంగిపోయాయని సంబంధిత ఇంజినీర్ మహాదేవ్‌పూర్ పోలీసు స్టేషన్‌లో నమోదు చేసినట్లు కమిషన్ ప్రస్తావించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల ప్రణాళిక, రూపకల్పన, నిర్మాణంలో ని ర్లక్ష్యం వంటి లోపాలు ఉన్నట్లు కమిషన్ తేల్చింది. అంచనాలు, పరిపాలనా అనుమతులు మం జూరు విషయంలో సెంట్రల్ వాటర్ కమిషన్(సిడబ్లూసి) నుంచి అనుమతులు పొందే విషయంలో సరైన విధానాన్ని అనుసరించలేదని తెలిపింది. ప్ర భుత్వ ఉత్తర్వులు జి.వో నెం.28 ప్రకారంగా ఏర్పాటైన నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికలో మేడిగడ్డ వద్ద బ్యారేజి నిర్మాణానికి అనుకూలమైన చోటు కాదని స్పష్టం చేసినప్పటికీ ప్రభుత్వం దానిని పరిగణలోకి తీసుకోకుండానే నిర్మాణం చేపట్టిందని కమిషన్ తప్పుపట్టింది. అంతే కాకుండా తుమ్మిడి హెట్టి వద్ద నీరు అందుబాటులో ఉండదనే కార ణం సరైంది కా దంటూ సెంట్రల్ వాటర్ కమిషన్(సిడబ్లూసి) 2015, 2017 సంవత్సరాల్లో ఇచ్చిన లేఖల్లో పే ర్కొన్న వివరాలు ఓకే విధంగా ఉన్నట్లు పేర్కొం ది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద బ్యా రేజిలు నిర్మించాలనే నిర్ణయం పూర్తిగా అప్పటి ముఖ్యమంత్రిదేనని కమిషన్ స్పష్టం చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిల నిర్మాణాలకు సంబంధించి కాంట్రాక్టు ఏజెన్సీలకు ఇచ్చిన పనులను ఘోష్ కమిషన్ తప్పు పట్టింది. కాం ట్రాక్టుల విషయంలో టర్న్ కీ ప్రాతిపదికన ఇ వ్వాల్సి ఉండగా, చట్టవిరుద్ధ ంగా లప్సమ్ బేసిస్ లో ఇవ్వడాన్ని తప్పపట్టింది. కమిషనరేట్ ఆఫ్ టెండర్స్ ద్వారా వర్క్ టెండర్లు ఆహ్వానించకపోవడాన్ని కూడా కమిషన్ తప్పు పట్టింది. అంతే కాకుండా ఆర్థిక క్రమశిక్షణ లేకుండా వ్యవహారాలు జరిగాయని గుర్తించింది. వ్యాప్కోస్ ఇచ్చి న డిటైల్డ్ ప్రాజె క్టు రిపోర్టు(డిపిఆర్)లోని సాంకేతిక అంశాలను పరిశీలించకుండానే అంచనాల ను ఆమోదించార ని, అంచనాలను రెండుసార్లు ఆమోదించాల్సి వ చ్చిందని, రెండోసారి అంచనాల సవరణ సందర్భంలో కాంట్రాక్టు కండిషన్లను సడలించి నిర్మాణ సంస్థలకు లాభాలు కలిగించే విధంగా చేశారని ఘోష్ నివేదికలో పొం దుపరిచింది. ఇలాంటి మా ర్పులన్నీ ఉద్దేశ్యపూర్వకంగా, దురుద్దేశ్యంతో ప్ర జా ధనాన్ని దుర్వినియోగం చేసినట్లు కమిషన్ తే ల్చింది. నిర్మాణ సంస్థలకు సబ్‌స్టాన్షియల్ కంప్లిష న్ సర్టిఫికేట్, సర్టిఫికేట్ ఆఫ్ కంప్లిషన్ ఆఫ్ వర్క్ జారీచేయడం చట్టవిరుద్ధమని తెలిపింది. నిర్మాణ సం స్థలకు బ్యాంక్ గ్యారెంటీలు విడుదల చేయడం కూడా చట్టవిరుద్ధమని కమిషన్ నిర్ధా రించింది. నిర్మాణ సంస్థలు నిర్ణీత కాలంలో పనులు పూర్తిచేయకపోవడానికి పెనాల్టీలు విధించకపోగా, ని బంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు కాలాన్ని పొడిగించడాన్ని కమిషన్ తప్పపట్టింది. మూడు బ్యా రేజీలకు సంబంధించి ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ లోపాలు ఉన్నాయని, వీటి ఓ అండ్ ఎం మా న్యవల్ కూడా అందుబాటులో లేదని పేర్కొంది.



## ఆ నిర్ణయం తెలంగాణ ప్రయోజనాలు, అస్తిత్వంపై దాడి : కేటీఆర్

కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ సాకుతో చంద్రబాబు, మోదీలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు ఆరోపించారు. సీబీఐ విచారణ పేరుతో కేవలం కేసీఆర్, బీఆర్ఎస్ మీదనే దాడి జరగడం లేదన్న కేటీఆర్.. తెలంగాణ వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుతంత్రాలకు ఆ ముగ్గురు తెరతీశారని విమర్శించారు. తెలంగాణ గొంతుకగా ఉన్న కేసీఆర్, బీఆర్ఎస్‌లను లేకుండా చేసి తెలంగాణపై తిరిగి తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మోదీ, చంద్రబాబు ఎజెండా మేరకు బనకచర్ల ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రేవంత్ రెడ్డి.. తెలంగాణ ప్రయోజనాలను ఫణంగా పెట్టారని, ఇక్కడి రైతుల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు




## లాభాల్లో స్టాక్ మార్కెట్లు

గత వారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు ఈ వారాన్ని సానుకూలంగా ప్రారంభించాయి. గత వారం వరుస నష్టాలతో 80 వేల దిగువకు పడిపోయిన సెన్సెక్స్ ఈ రోజు మళ్లీ కోలుకుంది. కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో సెన్సెక్స్ మళ్లీ 80 వేల మార్క్‌ను దాటింది. చైనాతో భారత్ స్నేహం చిగురిస్తుందనే అంచనాలతో సూచీలు లాభాలతో ప్రారంభమయ్యాయి. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో ఉన్నాయి. గత శుక్రవారం ముగింపు (79, 809)తో పోల్చుకుంటే సోమవారంవారం ఉదయం స్వల్ప లాభాలతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత పైకి ఎగబాకింది. పలు రంగాలు లాభాల్లో సాగుతున్నాయి. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 391 పాయింట్ల లాభంతో 80, 201 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 124 పాయింట్ల లాభంతో 24, 551 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో బీఎస్ఈ లిమిటెడ్, హిందుస్థాన్ జింక్, సీజీ పవర్, ఎమ్‌సీఎక్స్ ఇండియా, కేన్స్ టెక్నాలజీస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. మారుతీ సుజుకీ, ఎస్బీఐ కార్డ్, హెచ్‌యూఎల్, ఐసీఐసీఐ లాంబార్డ్, రిలయన్స్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 749 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 312 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.23గా ఉంది.

## 6న ముసాయిదా ఓటర్ల జాబితా

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నకల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ ప్రారంభించింది. ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికలకు సంబంధించి తుది ఓటర్ల జాబితాను సెప్టెంబరు 10 నాటికి ప్రకటించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని నోటిఫికేషన్ విడుదల చేశారు. సెప్టెంబరు 6న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించి, 8వ తేదీన రాజకీయ పార్టీలతో సమావేశమై అభ్యంతరాలను స్వీకరిస్తారు. అనంతరం అన్ని పరిశీలనల తర్వాత 10న ఎంపిపిలు, జెడ్‌పిల కార్యాలయంలో తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు. ఈనెల 10వ తేదీ నాటికి మండల పరిషత్, జిల్లా పరిషత్ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రచురించాలని ఆదేశిస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది.



## ‘ది ప్యారడైజ్’ కోసం హాలీవుడ్ కొలాబరేషన్




నేచురల్ స్టార్ నాని గ్లోబల్ యాక్షనర్ ‘ది ప్యారడైజ్’లో ఇంతకుముందు ఎన్నడూ చేయని ఇంటెన్స్ క్యారెక్టర్ చేస్తున్నారు. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారు. ‘ది ప్యారడైజ్’ను గ్లోబల్ సిని మా విజన్‌తో చాలా గ్రాండ్ స్కేల్‌లో రూపొందిస్తున్నారు. లేటెస్ట్ అప్డేట్ ఏమిటంటే.. ది ప్యారడైస్ టీం హాలీవుడ్‌లోని కనెక్ట్ మోబ్ సీన్ ఎగ్జిక్యూటివ్ విపి ఆఫ్ క్రియేటివ్ కంటెంట్ అలెగ్జాండ్రా ఈ. విస్కోంటిని కలిసి సినిమా కోసం కొలాబరేషన్ గురించి చర్చిస్తున్నారు. మొదటి నుంచే ఈ ప్రాజెక్ట్‌ని రీజనల్ సినిమా లాగా కాకుండా, పాన్-వరల్డ్ మూవీలా ట్రీట్ చేస్తున్నారు. ఇంటర్నేషనల్ వెర్షన్‌లను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి ఇండియాలో భారీ సంఖ్యలో ఫాలోవర్స్‌ని కలిగి ఉన్న ప్రఖ్యాత హాలీవుడ్ నటుడిని తీసుకురావడానికి టీం చర్చలు జరుపుతోంది. ఈ సినిమాతో బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయాల్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నారు. ది ప్యారడైస్ 2026 మార్చి 26న థియేటర్లలోకి రానుంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయా ళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ మొత్తం ఎనిమిది భాషల్లో విడుదల కానుంది.

## క్యూ కట్టిన ఆఫర్స్

ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో మారుమోగుతున్న పేరు ప్రీతి ముకుందన్. ఓం భీమ్ బుష్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ వయ్యారి.. ఫస్ట్ మూవీతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. దీంతో ఈ అమ్మాడికి తెలుగులో మంచి క్రేజ్ వచ్చేసింది.ఆ తర్వాత తమిళంలో వరుస సినిమాలతో బిజీగా ఉండిపోయింది. వరుసగా సక్సెస్ అందుకుంటున్న ఈ ముద్దుగుమ్మ.. ఇటీవలే కన్నప్ప మూవీతో మరో సక్సెస్ అందుకుంది. ఈ చిత్రంలో అందం, అభినయంతో కట్టిపడేసింది.కన్నప్ప సినిమా తర్వాత ఈ అమ్మడు ఎక్కడా కనిపించలేదు. కానీ ఇప్పుడు వరుసగా ఆఫర్స్ మాత్రం అందుకుంటుంది. ఇటీవలే మలయాళంలో నివిన్ పాలీ సరసన ఓ సినిమాకు ఈ అమ్మడు సెలక్ట్ అయినట్లు తెలుస్తోంది.తాజాగా మలయాళంలో వరుస అవకాశాలు అందుకుంటుంది. తాజాగా హృదు హరూన్ హీరోగా నటిస్తున్న మైనే ప్యార్ కియా అనే చిత్రంలోనూ ఈ బ్యూటీని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ మూవీ ప్రమోషన్స్ జరుగుతున్నాయి.

## తెలంగాణ వైద్య విద్య.. స్థానికతపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు



తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థుల స్థానికత అంశంపై పలు వివాదాలు రేకెత్తిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ కేసులో సుప్రీం కోర్టు సంచలన తీర్పును వెలువరించింది. తెలంగాణలో వైద్య విద్య చదివాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ళ స్థానికత తప్పనిసరి అని స్పష్టం చేసింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది.గతంలో రాష్ట్ర హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందే అన్న నిబంధనను సుప్రీంకోర్టు సమర్థించింది.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING 4PM EDITION



## బీసీల రిజర్వేషన్లకు ఆమోదం


బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. తెలంగాణ స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 42 శాతం రిజర్వేషన్లు కల్పించే కీలక సవరణ బిల్లులకు రాష్ట్ర అసెంబ్లీ ఆదివారం ఆమోదం తెలిపింది. తీవ్ర వాదోపవాదాల నడుమ తెలంగాణ మున్సిపాలిటీల (మూడవ సవరణ) బిల్లు-2025, తెలంగాణ పంచాయతీరాజ్ (మూడవ సవరణ) బిల్లు-2025లను సభ వాయిస్ ఓటు ద్వారా ఆమోదించింది. ఈ సందర్భంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం నడిచింది. ముందుగా మంత్రి సీతక్క పంచాయతీ రాజ్ లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. మున్సిపల్, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులను తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. దీంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం ఉంది. మంత్రి సీతక్క ముందుగా మున్సిపల్, తర్వాత పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులను సభలో ప్రవేశపెట్టగా సభ ఆమోదం తెలిపింది. అనంతరం వాటి గురించి చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ప్రసంగిస్తూ ఆర్థిక అసమానతలు తొలగాలంటే ఉపాధి కూడా ఉండాలని పేర్కొన్నారు. చిత్తశుద్ధి ఉండటం వల్లే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై బిల్లు తెచ్చామన్నారు. 2018లో పంచాయతీరాజ్ చట్టంలో 50 శాతం రిజర్వేషన్లపై సీలింగ్ పెట్టామని అన్నారు. ఏ రాష్ట్రంలో రిజర్వేషన్లపై సీలింగ్ విధిస్తూ చట్టాలు లేవని పేర్కొన్నారు. తెలంగాణలో ఉన్న సీలింగ్ను సవరించేందుకు మళ్లీ బిల్లు ప్రవేశపెట్టామని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన 50 శాతం సీలింగ్ను తొలగించే సవరణ కోసమే బిల్లు తీసుకువచ్చామన్నారు. ముందుగా తెలంగాణ పురపాలక చట్టం 2019 నిబంధన సవరణ బిల్లుపై చర్చ జరిగింది. చర్చ జరుగుతున్నందున ఆర్డినెన్స్ కుదరదని మంత్రి శ్రీధర్బాబు తెలిపారు. సెషన్స్లో ఉన్నప్పుడు బిల్లు రూపంలో తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల సీపెక్స్ సర్వే చేపట్టిందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ల సిఫారసుకు చర్యలు చేపట్టామన్నారు.



## సినిమాకు రెస్పాన్స్ లేదని చెప్పుతో కొట్టుకున్న డైరెక్టర్

తమ సినిమా ప్రమోషన్లలో ప్రేక్షకుల్లో సినిమాపై బజ్ క్రియేట్ చేసేందుకు దర్శకనిర్మాతలు పలు స్టేట్మెంట్స్ చేస్తుంటారు. ''సినిమా నచ్చకపోతే టికెట్ డబ్బులు వాపస్'' లాంటి స్టేట్మెంట్స్ మనం చాలా చూశాం. అయితే, ఇటీవల రిలీజ్ అయిన 'త్రిబాణధారి బార్బరిక్' చిత్ర ప్రమోషన్స్‌లో డైరెక్టర్ మోహన్ శ్రీవత్స సినిమా ప్రేక్షకులకు నచ్చకపోతే తన చెప్పుతో కొట్టుకుంటానని బోల్డ్ స్టేట్మెంట్ చేశారు. ఇక ఇప్పుడు ఆయన అన్నంత పని చేశారు. ఇటీవల రిలీజ్ అయిన 'త్రిబాణధారి బార్బరిక్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి స్పందన కరువైంది. సత్యరాజ్, ఉదయభాను, వశిష్ట సింహా తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు రెస్పాన్స్ రాకపోవడంతో దర్శకుడు మనస్తాపానికి గురయ్యాడు. ఓ థియేటర్‌కి వెళ్లిన ఆయనకు అక్కడ కేవలం పది మందే కనిపించారని.. వారిని సినిమా ఎలా ఉందని అడిగితే బాగానే ఉందని చెప్పారని.. మరి ఇలాంటి సినిమాలకు ఆదరణ ఎందుకు రావడం లేదో.. మలయాళ సినిమాలను ఆదరిస్తున్నారుగా.. అంటూ ఆయన ఎమోషనల్ అవుతూ ఓ వీడియో పోస్ట్ చేశారు. ఇకపై తాను మలయాళంలో సినిమాలు చేసి అక్కడ విజయం సాధిస్తానని చెప్పుకొచ్చారు. అంతేగాక ''ఈ సినిమా నచ్చకపోతే నేను నా చెప్పుతో కొట్టుకుంటా'' అన్న తన మాటను నిజం చేస్తూ, వీడియోలో చెప్పుతో తనను తాను కొట్టుకున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## కంటైనర్‌ను ఢీకొట్టిన ప్రైవేటు బస్సు.. ముగ్గురు దుర్మరణం



మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం కాటవరం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారుజామున కాటారం సమీపంలో 44వ నంబర్ జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న కంటెయినర్ లారీని ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బస్సు హైదరాబాద్ నుంచి ఏపీలోని ప్రొద్దుటూరు వెళ్తుండగా ప్రమాదం జరిగిందన్నారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారని, వారిని ఉన్నిసా (70), ఎల్లమ్మ (45), హసన్ (35)గా గుర్తించామన్నారు. క్షతగాత్రులను మహబూబ్ నగర్ దవాఖానకు తరలించామని వెల్లడించారు. ప్రమాద సమయంలో బస్సులో 31 మంది ప్రయాణికులు ఉన్నారని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.




## ఇక ఆ బస్సుల్లో కూడా మహిళలకు ఫ్రీ జర్నీ

ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తోన్న సంగతి తెలిసిందే. స్త్రీ శక్తి పేరుతో అమలవుతోన్న ఈ కార్యక్రమాన్ని ఆగస్టు 15 నుంచి అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో స్త్రీశక్తి పథకంపై అధికారులు తాజాగా కీలక అలర్ట్ జారీ చేశారు. ఇక ఆ బస్సుల్లో కూడా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నారు. ఇంతకు అవి ఏ కేటగిరి బస్సులంటే.. కూటమి ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పింది. ఇకపై వారికి గ్రాండ్ బుకింగ్ ఉన్న బస్సుల్లో కూడా ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నట్లు వెల్లడించింది.గ్రాండ్ బుకింగ్ బస్సులంటే.. కొన్ని ప్రత్యేక బస్సుల్లో కండక్టర్లు ఉండరు.. అలానే ఇవి 2, 3 స్టాపుల్లో మాత్రమే ఆగుతాయి. వీటికి ఆయా బస్టాండ్లలో మాత్రమే టికెట్ జారీ చేస్తారు. ఈ క్రమంలో ప్రభుత్వం.. ఇలాంటి బస్సుల్లో కూడా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబోతున్నట్లు తెలిపింది. గ్రాండ్ బుకింగ్ కింద నడిపే పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కూడా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపింది. వీటిల్లో కూడా మహిళలకు ఉచిత బస్సు పథకం వర్తిస్తుందని అధికారులు తెలిపారు. అలానే సింహాచలం కొండపైకి వెళ్లే సిటీ బస్సులకు టోల్ ఫీజు మినహాయించాలని కోరుతూ ఆర్టీసీ అధికారులు దేవస్థానం ఈవోకు లేఖ రాశారు. రాష్ట్రంలో తిరుమల మినహా మిగతా 39 ఘాట్ రోడ్లపై తిరిగే బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఇదిలా ఉండగా, బొబ్బిలి నుంచి విశాఖపట్నం వెళ్తున్న బస్సులో ఇద్దరు ప్రయాణికులు సీటు విషయంలో బూతులు తిట్టుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా బొబ్బిలి నుంచి విశాఖపట్నం వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ బస్సులో సీటు కోసం ఇద్దరు ప్రయాణికులు గొడవపడ్డారు. బూతులు తిట్టుకున్నారు. ఇక్కడ గొడవ పడింది మహిళలు కాదు. సీటు విషయంలో ఒక వ్యక్తి, ఒక మహిళ ఇద్దరూ పరస్పరం బూతులు తిట్టుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. అయితే దీనిపై ఆర్టీసీ అధికారులు స్పందించారు. తోటి ప్రయాణికులకు అసౌకర్యం కలిగించిన ఈ ఇద్దరు ప్రయాణికుల మీద పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని పార్వతీపురం డిపో అధికారులను ఆదేశించారు. అలానే ఇక మీదట ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఉచిత ప్రయాణం నేపథ్యంలో రద్దీ పెరుగుతుండటంతో.. ప్రభుత్వం కొత్త బస్సులను సమకూర్చే పనిలో ఉంది.


## అఫ్ఘానిస్థాన్‌లో 6.0 తీవ్రతతో భారీ భూకంపం

### 250 మంది మృతి



అఫ్ఘానిస్థాన్‌ను పెను విషాదం ఆవరించింది. 6.0 తీవ్రతతో సంభవించిన భారీ భూకంపం ఆ దేశాన్ని అతలాకుతలం చేసింది. నిద్రలో ఉన్న ప్రజలను భయంకరంగా వణికించిన ఈ భూకంపం.. వందలాది మంది ప్రాణాలను బలిగొంది. అధికారిక లెక్కల ప్రకారం ఈ విపత్తులో కనీసం 250 మందికి పైగా మరణించగా, 500 మందికి పైగా గాయపడ్డారు. మరణాల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు వెల్లడి అయింది. 8 కిలో మీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉండగా.. ఆదివారం రోజు అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ దుర్ఘటనలో 250 మంది మృతి చెందారని అనడోలు ఏజెన్సీ ప్రకటించింది. మరో 500 మంది వరకు తీవ్రంగా గాయపడినట్లు వివరించింది. భూకంపం ప్రభావం ముఖ్యంగా పక్తికా, ఖోస్ట్ ప్రావిన్స్‌లలో తీవ్రంగా ఉన్నట్లు చెప్పారు. ఈ ప్రాంతాలు భౌగోళికంగా కొండ ప్రాంతాలు కావడంతో సహాయక చర్యలు చేపట్టడం చాలా కష్టంగా మారింది. భూకంపం ధాటికి చాలా ఇళ్లు, భవనాలు నేలమట్టం అయ్యాయి. ఇవన్నీ బలహీనమైన నిర్మాణాలతో కూడుకున్నవి కావడంతో నష్టం భారీగా జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. శిథిలాల కింద అనేకమంది చిక్కుకుపోయారని, వారిని వెలికి తీయడం ఒక పెద్ద సవాలుగా మారిందని చెబుతున్నారు. ఈ ప్రాంతాల్లో రోడ్లు సరిగా లేకపోవడం, విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలు పూర్తిగా ధ్వంసం కావడంతో సహాయక బృందాలు బాధితులను చేరుకోవడానికి చాలా సమయం పడుతోంది. ఇప్పటికే అనేక మందిని ఆస్పత్రుల్లో చేర్పించి చికిత్స అందిస్తుడగా.. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

## రేషన్ కార్డుదారులకు భారీ షాక్.. వారికి రేపటి నుంచి రేషన్ బంద్




తెలంగాణలో రేషన్ కార్డుల పంపిణీ శరవేగంగా జరిగింది. చాలా మందికి కొత్తగా రేషన్ కార్డులు పొందిన వారు ఉన్నారు. వారందరికీ సెప్టెంబర్ 1వ తేదీ నుంచి రేషన్ పంపిణీ చేయనున్నారు. ఒకొక్కరికీ నెలకు 6 కిలోల చొప్పున రేషన్ పంపిణీ చేస్తారు. అయితే జూన్ నెలలోనే మూడు నెలలకు సంబంధించి రేషన్ పంపిణీ చేసిన ప్రభుత్వం.. మళ్లీ సెప్టెంబర్ నెల నుంచి రేషన్ పంపిణీ జరగనుంది. అయితే ఈ కేవైసీ చేయించని వారు చాలా మంది ఉన్నారని.. వారందరికీ రేషన్ ఇవ్వడం కుదరదని అధికారులు పేర్కొన్నారు. దీనికి సంబంధించి మేడ్చల్—మల్కాజిగిరి జిల్లా పౌర సరఫరా అధికారి శ్రీనివాస్ రెడ్డి తాజా ప్రకటనలో.. జిల్లాలోని రేషన్ కార్డు లబ్ధిదారులందరూ తప్పనిసరిగా ఈ-కేవైసీ నమోదు చేయాల్సిందిగా సూచించారు. వేలిముద్ర (బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్) సహాయంతో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టంచేశారు. ఈ కేవైసీ చేయించుకోని వారికి రేషన్ ఇవ్వడం కుదరదని స్పష్టం చేశారు. ఇక ప్రస్తుతం జిల్లాలో 5,37,810 రేషన్ కార్డులు ఉండగా.. వాటికి అనుబంధంగా 18,65,353 మంది లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. గతంలో చేపట్టిన ఈ-కేవైసీ డ్రైవ్‌లో 13,19,111 మంది మాత్రమే నమోదు చేసుకున్నారని.. మిగిలిన లబ్ధిదారులు తప్పనిసరిగా సెప్టెంబర్ లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఐదు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు ఈ-కేవైసీ నుంచి మినహాయింపు కల్పించబడిందని అధికారులు వివరించారు. లబ్ధిదారులు దూరప్రయాణం చేయాల్సిన అవసరం లేకుండా.. స్థానిక రేషన్ దుకాణాల్లోనే బయోమెట్రిక్ ధృవీకరణతో ఈ-కేవైసీ నమోదు చేసుకునేలా సౌకర్యం కల్పించారని తెలిపారు. ఈ-కేవైసీ ద్వారా రేషన్ కార్డుల్లో నకిలీ లబ్ధిదారులను తొలగించడం.. అసలైన అర్హులకు న్యాయం చేయడం, పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెంచడం లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. వేలిముద్ర ఆధారంగా రికార్డులు డిజిటల్ రూపంలో భద్రపరచబడడం వలన.. భవిష్యత్తులో సబ్సిడీ పంపిణీ, ఇతర పథకాల ప్రయోజనాలు కూడా సులభంగా అందుబాటులోకి వస్తాయి. ఈ-కేవైసీ నమోదు చేయని రేషన్ కార్డులు తాత్కాలికంగా నిలిపివేయబడే అవకాశం ఉందని శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. అర్హులైన ప్రతి కుటుంబం తమ సమీప రేషన్ షాప్‌లో బయోమెట్రిక్ ఆధారంగా వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కేవైసీ పూర్తి చేసుకున్న వెంటనే వారికి రేషన్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని జిల్లా పౌర సరఫరా అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



## యూరియా కోసం అవే కష్టాలు

రాష్ట్రంలో యూరియా కోసం రైతులకు పాట్లు తప్పడం లేదు. పంపిణీ కేంద్రాలు, దుకాణాల ముందు రైతులు బారులు తీరి పడిగాపులు పడుతున్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్లులో ఒక దశలో తోపులాట జరిగింది. దాంతో పోలీసు బందోబస్తు నడుమ పంపిణీ చేశారు. వికారాబాద్ జిల్లా దోమలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం నిర్వాహకులు టోకెన్లు ఇచ్చి అందరికీ యూరియా ఇవ్వకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియాను బ్లాక్ మార్కెట్‌లో విక్రయించేందుకు నిర్వాహకులు యత్నిస్తున్నారని ఆరోపించారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ పీఏసీఎస్‌కు వచ్చిన రైతుల పట్టా, ఆధార్ జిరాక్స్ ప్రతులను వ్యవసాయ శాఖ సిబ్బంది విసిరేశారు. దీనిపై అధికారులను వివరణ కోరగా.. రైతులు ఎగబడడంతో కాగితాలు టేబుల్‌పై నుంచి కిందపడిపోయాయన్నారు. గత వారం రోజులుగా ఎదురుచూస్తున్న నర్సింహులపేట రైతులకు ఎట్టకేలకు వ్యవసాయ అధికారులు పోలీసుల సమక్షంలో కూపన్లు పంపిణీ చేశారు. సుమారు వెయ్యి మంది రైతు వేదిక వద్దకు రాగా 770 మందికి మాత్రమే కూపన్లు ఇవ్వడంతో మిగిలిన రైతులు నిరాశతో వెనుతిరిగారు. జనగామ జిల్లా పాలకుర్తిలో రైతు సేవా సహకార పరపతి సంఘం వద్దకు ఆదివారం తెల్లవారుజాము నుంచే రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. 500 మందికి పైగా రైతు లు క్యూలైన్‌లోనే గంటల తరబడి నిలబడ్డారు. హైదరాబాద్ నుంచి 444 యూరియా బస్తాలు రాగా, వాటిని పోలీసుల సమక్షంలో ఒక్కో బస్తా చొప్పున పంపిణీ చేశారు. యూరియా అందని రైతులు నిరాశతో వెళ్లిపోయారు. సరిపడా యూరియా ఇవ్వాలంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో రైతులు రహదారిపై బైఠాయించారు.



## థియేటర్లో లోకా రచ్చ..

మలయాళ సినిమా నుంచి వచ్చిన మొదటి మహిళా సూపర్ హీరో ఫిల్మ్ 'లోకా ఛాప్టర్ 1ఛంద్ర'పై అన్ని వర్గాల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తుంది. దుల్కర్ సల్మాన్ సమర్పణలో కళ్యాణి ప్రియదర్శన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ సూపర్ హీరో చిత్రానికి దేశీయ మార్కెట్ లో భారీ స్పందన లభించింది. ఈ చిత్రం ఏకగ్రీవంగా సానుకూల సమీక్షలను పొందింది. ఇప్పుడు అన్ని ఓనం రిలీజ్ లను దాటి కలెక్షన్లలో అదరగొడుతోంది.ఆగస్టు 28న లోకా ఛాప్టర్ 1 చంద్ర మూవీ రిలీజైంది. సూపర్ హీరో ఫ్యాంటసీ థ్రిల్లర్ గా ఈ మూవీ థియేటర్లలోకి వచ్చేసింది. సక్నిల్క్ లేటెస్ట్ అప్డేట్ ప్రకారం లోకా మూడు రోజుల్లోనే రూ.20 కోట్ల మార్కును సునాయాసంగా దాటేసింది. ఇక నాలుగో రోజైన ఆదివారం (ఆగస్టు 31) భారీ వసూళ్లు సాధించింది. ఈ చిత్రం తొలి అంచనాల ప్రకారం రూ.9.75 కోట్లు వసూలు చేసింది. రూ.2.7 కోట్ల ఓపెనింగ్ సాధించిన ఈ మూవీ.. రెండో రోజు రూ.4 కోట్లు, మూడో రోజు రూ.7 కోట్లు వసూలు చేసింది.